క్లుప్తంగా

కేజీబీవీలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కందుకూరు రూరల్: కేజీబీవీల్లో 6,11 తరగతులు, ఖాళీ ఉన్న 7, 8, 9వ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కందుకూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ వి.స్వాతి తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్స్(బడి మానేసిన వారు), పేద, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్‌కు పరిగణిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినుల ఫోన్ నంబర్లకు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందన్నారు. https://apkgbv.apcfss.in/ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు ఆన్‌లైన్ చేసుకోవాలని కోరారు.

12 నుంచి కేజీబీవీల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు

ఉలవపాడు: కరేడు కస్తూర్బా బాలికా విద్యాలయంలో ఈ నెల 12 నుంచి ఆన్‌లైన్ ద్వారా దరకాస్తు చేసుకోవాలని ఎంఈఓలు ప్రసాదరావు, రమణయ్య తెలిపారు. ఆరో తరగతి, ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరే విద్యార్థులతో పాటు 7,8,9 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అడహాక్ కమిటీ చైర్మన్‌గా షేక్ అలెగ్జాండర్

టంగుటూరు: మండల నూర్ బాషా, దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం అడహాక్ కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు షేక్ మీరావలి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. మండల అడహాక్ కమిటీ చైర్మన్‌గా షేక్ అలెగ్జాండర్, సభ్యులుగా షేక్ ఖాశిం, షేక్ మస్తాన్, షేక్ మస్తాన్‌వలి, షేక్ శ్రీనుబాషా, షేక్ బాబు, షేక్ మస్తాన్ సాహెబ్, షేక్ మౌలాలి, షేక్ మౌలాలి సాహెబ్‌లను సభ్యులుగా నియమించారు. అనంతరం నూర్ బాషాల సమస్యపై చర్చించారు. టంగుటూరు మండలం శాశ్వత నూతన కమిటీని జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎంపిక చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మీరా మోహిద్దిన్, కోశాధికారి షేక్ మురళిబాబు పాల్గొన్నారు.

అక్కమ్మ పేరంటాళ్ల స్వామికి పూజలు

వెలిగండ్ల: మండలంలోని కమ్మపాడులో అక్కమ్మ పేరంటాళ్ల తిరుణాళ్లలో వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, జెడ్పీటీసీల సంఘ జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రామన తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ సీఎం కావాలని, ఎమ్మెల్యేగా తనను అత్యధిక మెజార్టీ గెలిపించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని స్వామిని వేడుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, నాయకులు వైనాగూర్‌యాదవ్, కె.వెంకట్రామయ్య, గజ్జల నాగేశ్వరరావు, ఆలయ కమిటీ పాల్గొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డు, ఇందిరాకాలనీ, గార్లపేట రోడ్డులో శనివారం వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం కార్యక్రమం చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా, జగనన్నను మళ్లీ సీఎం చేయాలన్నారు. సంక్షేమ లబ్ధిదారులంతా వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సంక్షేమం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తొలుత వార్డులోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దద్దాల మంజు భార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరిత ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, పసుపులేటి దీప, బసిరెడ్డి తులసిరెడ్డి, వాసవీసత్ర సముదాయాల జాతీయ అధ్యక్షుడు దేవకి వెంకటేశ్వర్లు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, ఎస్కే ఖాజా, దాసరి మురళీ, అబ్రహం లింకన్, షాహీద్, నాగూర్‌వలి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకటరత్నం, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, పండ్ల ఖాదర్, పెద్ద రసూల, ఇండ్లా శ్రీకాంత్, చింతం శ్రీనివాసుల యాదవ్, పెన్నా ఏడుకొండలు, దేవరాజ్, జిలానీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, శ్రీహరి, తోగురు పిచ్చియ్య, షకీలా, నాగూర్‌బీ, భారతి, నాగమణి, కౌన్సిలర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్, చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, వైఎం ప్రసాద్‌రెడ్డి


కనిగిరిలో ఇంటింటి ప్రచారంలో నేతలు

సిద్ధం సభకు..సన్నద్ధం

- నియోజకవర్గం నుంచి 18 వేల మంది తరలివెళ్లేందుకు ఏర్పాట్లు
- ఆరు మండలాల నుంచి 250 బస్సులు, 100 పైగా కార్లు, ఇతర వాహనాలు

కనిగిరి రూరల్: బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద ఆదివారం నిర్వహించనున్న వైఎస్సార్ సీపీ సిద్ధం సభను వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు సిద్ధం సభ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అందించిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ఎలా ప్రజల్లోకి తీసుకెళ్లాలో పార్టీ శ్రేణులకు వివరించి, చైతన్యవంతులను చేస్తారన్నారు. సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో జరగనున్న ఎన్నికలకు పార్టీ క్యాడర్‌ను సిద్ధం చేస్తూ.. దిశ, దశ నిర్దేశం చేస్తారని చెప్పారు.

18 వేల మంది వెళ్లేలా ఏర్పాట్లు

వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 250 బస్సులు, 100కు పైగా కార్లు, ఇతర వాహనాల్లో సుమారు 18 వేల మంది తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. ఆయా వార్డుల, గ్రామాల నుంచి బస్సులు ఉదయాన్నే బయలు దేరుతాయన్నారు. సభకు వచ్చే కార్యకర్తలకు బస్సుల్లోనే భోజన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం, అత్యాల జపన్య, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావు, కటికల వెంకటరత్నం, ఖాశింసా, జి.అబ్రహం లింకన్, గోనా సదానందం, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, సీహెచ్ కిషోర్, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, చింతం శ్రీను, దాసరి మురళీ, సింగిల్ విండో అధ్యక్షుడు పోలు జయరాం రెడ్డి, అచ్చాల శ్రీను, కృష్ణారెడ్డి, రమణారెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఖాజా, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పీసీపల్లి: బాపట్ల జిల్లా అద్దంకిలో ఆదివారం జరిగే వైఎస్సార్ సీపీ సిద్ధం మహాసభను విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు మంచిని వివరించేందుకు నిర్వహిస్తున్న సిద్ధం సభకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ జపన్య, జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, నల్లగంగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఇన్‌చార్జి దద్దాల నారాయణ, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి

పామూరు: మేదరమెట్ల వద్ద ఆదివారం నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసి పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్ధం సభకు గ్రామ, మండల స్థాయి నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ ప్రజాప్రతినిదులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉదయం 9 గంటలకల్లా బయలుదేరి మేదరమెట్ల సభకు చేరుకోవాలన్నారు. సిద్ధం సభ విజయవంతంచేసి ఎన్నికల శంఖారావం పూరిద్దామన్నారు. సమావేశంలో పార్టీ మండల మాజీ అధ్యక్షుడు అంబటి కొండారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, బూత్‌కమిటీ అధ్యక్షుడు గట్లా విజయభాస్కర్‌రెడ్డి, పైడాల వెంకటరెడ్డి, రమణారెడ్డి, ఇర్రి కృష్ణారెడ్డి, పి.బాలసిద్దయ్య, ఎంపీటీ నాయబ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

సిద్ధం సభకు భారీగా తరలిరండి

టంగుటూరు: మేదరమెట్ల వద్ద ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదివారం తలపెట్టిన సిద్ధం మహా సభకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నాలని పార్టీ మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి శనివారం పిలుపునిచ్చారు. ఈ సిద్ధం సభలో 2024 ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించబోతున్నారన్నారు. సిద్ధం సభను జయప్రదం చేయాలని కోరారు.

ఒక్క అవకాశం ఇవ్వండి


మూలగుంటపాడులో హెల్త్ సెంటర్ ప్రారంభోత్సవంలో మంత్రి సురేష్

- కొండపిని అభివృద్ధి చేస్తా
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సురేష్

సింగరాయకొండ (మర్రిపూడి): ఒక్క అవకాశం ఇవ్వండి కొండపి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామ పంచాయతీలో శనివారం పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామంలో ప్రధానంగా తాగునీటి సమస్య ఉందన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అవసరమైన చోట బోర్లు వేయించటంతో పాటు పాత బోర్లు రిపేరు చేయిస్తానన్నారు. మండలం మున్సిపాలిటీగా ఏర్పడటానికి అవకాశం ఉందని తెలిపారు. విశాలమైన తీరప్రాంతం, పారిశ్రామికంగా అభివృద్ధి చెందటానికి ఇండస్ట్రీయల్ గ్రోత్ సెంటర్, ఆటో మొబైల్ రంగం అభివృద్ధికి ఆటోనగర్ ఏర్పాటుకు అన్ని రకాల అవకాశాలున్నాయన్నారు. మండలంలో ప్రధానంగా తాగు, సాగు నీరు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే స్వామి రెండు పర్యాయాలు గెలిచాడని కానీ అభివృద్ధి పట్టించుకోలేదని విమర్శించారు. తాను రెండు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశానని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మీకు సంక్షేమ పథకాలు అందించటానికి 125 సార్లు మీకోసం బటన్ నొక్కాడని రాబోయే ఎన్నికల్లో మీరు రెండుసార్లు బటన్ నొక్కాలని కోరారు. తనను ఎమ్మెల్యేగా చేయటానికి, ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపించటానికి అని మంత్రి సురేష్ వివరించారు. గ్రామంలో 1.40 కోట్లతో నిర్మించిన సచివాలయాలు, ఆర్బీకే, హెల్త్ సెంటర్‌లను మంత్రి సురేష్ ప్రారంభించారు.

30 కుటుంబాలు చేరిక

గ్రామంలోని జీటీసీ కాలనీలో 30 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి సురేష్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సర్పంచ్ డాక్టర్ బత్తుల శివరామిరెడ్డి, అంబటి ప్రసాద్, దార్ల విజయకుమారి, సామంతుల రవికుమార్‌రెడ్డి, యన్నాబత్తిన చిన్నా, యనమల మాధవి, చుక్కా కిరణ్‌కుమార్, రాపూరి ప్రభావతి, మాలె రంగారెడ్డి, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, సోమిశెట్టి సురేష్, మాలె ప్రకాష్‌రెడ్డి, రాయి పేర్రాజు, దాసు, మిరియం సుధాకర్, మిరియం శ్రీనివాసరావు, ఎన్. ఆంజనేయులు, కె. శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేత


విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేస్తున్న వాసవీక్లబ్స్ సభ్యులు

పామూరు: పదో తరగతి విద్యార్థులకు వాసవీక్లబ్స్ పరీక్ష సామగ్రి సమకూర్చి అందజేయడం అభినందనీయమని హెచ్‌ఎం జి.కోటిరెడ్డి అన్నారు. మండలంలోని వీరభద్రాపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం పాఠశాల హెచ్‌ఎం జి.కోటిరెడ్డి అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో పామూరుకు చెందిన వాసవీక్లబ్స్ అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, జామెంట్రీ, పెన్నులు, పెన్సిల్స్, ఇతర పరీక్షా సామగ్రిని హెచ్‌ఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహం కొనియాడదగినదన్నారు. వాసవీక్లబ్స్ సభ్యులు జి.సువర్ణ, శ్రీరాం పద్మ, కోట స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

లింగసముద్రం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను కందుకూరు సెబ్ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం మండలంలోని వీఆర్‌కోట వద్ద ఉన్న మన్నేరు నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సెబ్ సీఐ డి.వెంకటేశ్వర్లుకు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్‌ను వీఆర్ కోట రైస్‌మిల్లు వద్ద అదుపులోనికి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

గుడ్లూరు: కారు అదుపుతప్పి కాలువలోకి దూసుకెళ్లడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని 16వ నంబర్ జాతీయ రహదారిపై మోచర్ల వద్ద శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. రామాయపట్నం పోర్టులో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులు కారులో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండకు వెళ్లి తిరిగి శనివారం ఉదయం పోర్టుకు వస్తుండగా కారు మోచర్ల వద్దకు వచ్చేసరికి అదుపుతప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న పొలాల్లోని పంటకాలువలోకి దూసుకెళ్లింది. దీంతో అందులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో కావలికి తరలించారు.

భైరవకోన ఆదాయం రూ.3.21 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని భైరవకోన ఆలయానికి రూ.3,20,641 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దేవదాయ, ధర్మాదాయ శాఖ చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ సుబ్బారావు సమక్షంలో ఈఓ, చైర్మన్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్టారు. హుండీల ద్వారా రూ.2,03,056, టిక్కెట్ల విక్రయం ద్వారా రు.1,17,585 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిద్దు వెంకటరెడ్డి, గంధం వెంకటాద్రి, బసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

9వ వార్డు వాల్మీకి కాలనీ ఇన్‌చార్జుల నియామకం

కనిగిరి రూరల్: మున్సిపాలిటీలోని 9వ వార్డు వాల్మీకి కాలనీ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జులుగా చిల్లా సాయి, కేతినేని శ్రీనివాసులను నియమించినట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఈమేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం తొమ్మిదో వార్డు వాల్మీకి కాలనీ వాసులతో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వాల్మీకి కాలనీ ఇన్‌చార్జులుగా నియమితులైన కేతినేని శ్రీనివాసుల, చిల్లా సాయిలు క్షేత్ర స్థాయి పార్టీ పటిష్టతకు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సీహెచ్ సాల్మన్, రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ మోహన్‌రెడ్డి, చింతంశ్రీనివాసుల యాదవ్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు దాసరి మురళీ, పెన్నా ఏడుకొండలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.


వాల్మీకి కాలనీ ఇన్‌చార్జులను అభినందిస్తున్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పార్టీ నేతలు

మాలకొండ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే బుర్రా


దర్శనానంతరం బుర్రా మధుసూదన్ యాదవ్ తదితరులు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని కనిగిరి ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కందుకూరు నియోజకవర్గ సమన్వయకర్త బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ ఈఓ కేబీ శ్రీనివాసరావు ఆయనకు స్వాగతం పలకగా ఆలయ ప్రధాన అర్చకుడు గౌరిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మాలకొండ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకోవడం పుణ్యప్రదమన్నారు. మాలకొండ అభివృద్ధి జరిగిన తీరు ప్రశంసనీయమని మెచ్చుకున్నారు. దేవస్థానం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు.

కమనీయం..కల్యాణోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఈ నెల 2 నుంచి జరుగుతున్న నారాయణ స్వామివారి 66వ సాప్తాహ్నిక, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి కల్యాణ మండపంపై అర్చకులు మంకాల శివప్రసాద్‌శర్మ, సత్యనారాయణ, రాయప్రోలు తులసీనాథ్‌శర్మ వేదమంత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమహావిష్ణుమూర్తి ఉత్సవమూర్తులకు కల్యాణోత్సవం నిర్వహించారు. శుక్రవారం అర్ధరాత్రి నారాయణస్వామి ఆలయంలో లింగోద్భవ కాలంలో గండదీపోత్సవం భక్తజనసంద్రం నడుమ ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తిస్వామి, నారాయణస్వామి ఉత్సవమూర్తులకు హంసవాహనంపై మేళతాళాల నడుమ గ్రామోత్సవం వైభవంగా సాగింది.


శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి కల్యాణంలో తలంబ్రాలు పోస్తున్న అర్చకులు

ఘనంగా గ్రామోత్సవం

మర్రిపూడి: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, తంగెళ్ల తదితర గ్రామాల్లోని శివాలయాల్లో శుక్రవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కాయకర్పూర హారతులు ఇచ్చారు.

తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలి

- హైకోర్టు జస్టిస్ మన్మథరావు

సింగరాయకొండ (మర్రిపూడి): నేటి ఆధునిక సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించినప్పుడే వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని హైకోర్టు జస్టిస్ కె. మన్మథరావు ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం రాత్రి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేటి విద్యా వ్యవస్థ-సవాళ్లు అన్న అంశంపై జరిగిన సదస్సులో మాట్లాడారు. నేటి విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడి పెడదారులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదువుతున్నారా లేదా అని కనీస బాధ్యతగా పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని సూచించారు. మనం ఎంతసేపటికీ ప్రభుత్వ విధానాలు- ప్రభుత్వ పనితీరు కారణంగా విద్యావ్యవస్థ బాగా లేదని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తాను 30 ఏళ్లుగా న్యాయవాద వృత్తిలో ఉన్నానని ఆసమయంలో జనవిజ్ఞానవేదిక, వినియోగదారుల సేవా చట్టం, సంపూర్ణ మద్య నిషేధం వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నానని సమాజాన్ని చాలా దగ్గరగా చూశానన్నారు. నేడు న్యాయమూర్తిగా తీర్పుఇవ్వటానికి గత అనుభవాలు తనకు దోహద పడుతున్నాయని రెండేళ్లలోనే సుమారు 4,800 తీర్పులు ఇచ్చానని వివరించారు. ఈ సందర్భంగా జస్టిస్ మన్మథరావును పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ నూకసాని సుబ్బారావు, బాలకోటయ్య, నిరుపమ, సన్నెబోయిన శ్రీనివాసులు, జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


సింగరాయకొండలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న జస్టిస్ మన్మథరావు

వైఎస్సార్ సీపీలోకి చేరికలు

వెలిగండ్ల: మండలంలోని బల్లవరంలో టీడీపీ నుంచి 10 కుటుంబాలు శనివారం వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, నాయకులు చిలకల నారాయణరెడ్డి పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకుడు ఆకుల రాజ్‌కుమార్‌ను దద్దాల నారాయణ మర్యాపూర్వకంగా కలిశారు. అందరం కలసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేద్దామన్నారు.

కనిగిరి రూరల్: మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన 10 దేవాంగుల కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరిని ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే బీసీలకు పెద్ద పీట వేశారని తెలిపారు. ఎంపీటీసీ వట్టివేళ్ల రంగబాబు, నాయకులు ప్రసాద్‌రెడ్డి, మాలీ యాదవ్, గురవయ్య, కత్తి, నిమ్మయ్య, భూషణం, కొండయ్య, పెద్ద కాశయ్య, బీసీ కాలనీ యూత్, దేవాంగుల యూత్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్

కనులపండువగా అమరలింగేశ్వరుని కల్యాణం

ఉలవపాడు: మండల పరిధిలోని మన్నేటికోటలో వెలసిన గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వరస్వామి కల్యాణం శనివారం కనులపండువగా సాగింది. మహాశివరాత్రి పర్వదినం తరువాత లింగోద్భవ పూజల అనంతరం కల్యాణం నిర్వహించారు. అమరలింగేశ్వరుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం గంగా పార్వతీ దేవి సమేత అమరలింగేశ్వరునికి భక్తుల అనుమతితో తాళిబొట్టు కట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణం నిర్వహించారు.

అడవి పేరంటాళమ్మ తిరునాళ్ల ప్రారంభం

పీసీపల్లి: మండల పరిధిలోని మురుగమ్మి, నేరేడుపల్లి అడవిలో వెలసిన పేరంటాలమ్మ తిరునాళ్లు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పేరంటాలమ్మకు భక్తులు ప్రాతఃకాలము నుంచే వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఈ నెల 11న పేరంటాళమ్మకు భారీగా తిరునాళ్ల ఏర్పాటు చేసి ప్రభలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.